**దీప స్వర్ణ చరిత్ర**

ఏషియన్ జిమ్నాస్టిక్స్‌లో భారత్‌కు తొలి పసిడి

21 నెలల సస్పెన్షన్ తర్వాత సత్తా చాటిన కర్మాకర్



› 10



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 27.5.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 353 ‖ వెల (Price) రూ.6.50 | చవితి


సోమవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-45. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: చవితి సాయంత్రం 4-54 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ ఉదయం 10-14 వరకు, తదుపరి ఉత్తరాషాఢ. వర్జ్యం: సాయంత్రం 6-01 నుంచి రాత్రి 7-34 వరకు. రాహుకాలం: ఉదయం 7-20 నుంచి ఉదయం 8-57 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-39 నుంచి పగలు 1-31 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-15 నుంచి సాయంత్రం 4-07 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 3-20 నుంచి తెల్లవారుజామున 4-53 వరకు.

# వడ్ల స్కాం 1100 కోట్లు

## ధాన్యం అమ్మకంలో రూ.800 కోట్లు, సన్నబియ్యం కొనుగోలులో 300 కోట్ల అవినీతి

- నాలుగు కాంట్రాక్ట్ సంస్థలతో కలిసి సర్కారు కుట్ర
- బ్లాక్‌లిస్టులో పెట్టిన సంస్థకే కాంట్రాక్టులిస్తారా?
- ఒకేరోజు కమిటీ.. మార్గదర్శకాలు..టెండర్లు
- మొత్తం వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ పాత్ర
- ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి
- స్కాంపై ఈడీ, సీబీఐకి ఎఫ్‌సీఐ ఫిర్యాదు చెయ్యాలె
- అవసరమైతే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలె
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్



క్వింటాలుకు రూ.2,230 తమకు చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 4 వేల రైస్‌మిల్లర్లను కాంట్రాక్ట్ సంస్థలు బ్లాక్ మెయిల్ చేస్తున్నాయి. బలవంతంగా వసూళ్లకు దిగుతూ మనీలాండరింగ్‌కు పాల్పడుతున్నాయి.

మిల్లర్ల నుంచి డబ్బులు వసూలు చేసే అధికారం ప్రైవేటు సంస్థలకు ఎవరిచ్చారు? నాలుగు సంస్థలకు ఇచ్చిన గడువు (మే 23 నాటికి) ముగిసినా, ధాన్యం సేకరించి మిల్లులను ఖాళీ చేయాలి. కానీ, అలా జరగలేదు. నిబంధనల ప్రకారం ఆ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఆ సంస్థలను బ్లాక్ లిస్టులో పెట్టాలి.

- మీడియా సమావేశంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, మే 26 (నమస్తే తెలంగాణ): ధాన్యం అమ్మకం, సన్నబియ్యం కొనుగోళ్లలో ప్రజాపాలన పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ద్వారా రూ.1,100 కోట్ల కుంభకోణానికి పాల్పడిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు సంచలన ఆరోపణలు చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 15 రోజుల కిందట ఈ కుంభకోణాన్ని బీఆర్‌ఎస్ పార్టీ బయటపెట్టిందని, అయినా ఇప్పటిదాకా కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు, సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ స్పందించలేదని మండిపడ్డారు. తాము లేవనెత్తిన ఏ ప్రశ్నకూ సమాధానం చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని ప్రభువులకు కప్పం కట్టేందుకు తెలంగాణలోని సామంతరాజులు 'గల్లిమే లూటో.. ఢిల్లీలో భాటో' అన్నట్టు భారీ కుంభకోణాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే కుంభకోణాల కుంభమేళా అని వ్యాఖ్యానించారు. ఇప్పటికే రాష్ట్రంలో బీ ట్యాక్స్, ఆర్‌ఆర్ ట్యాక్స్, యూ ట్యాక్స్‌లు రాజ్యమేలుతున్నాయని అన్నారు. సివిల్ సప్లై శాఖ ద్వారా జరుగుతున్న ఈ కుంభకోణంలో సీఎం కార్యాలయంతో పాటు ఢిల్లీ పెద్దల › 2వ పేజీలో

### ఉత్తమ్ తికమక

ధాన్యం ఆరోపణలపై పొంతనలేని జవాబులు

విలేకరుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మంత్రి తంటాలు › 2



## ప్రతిదానికీ జవాబివ్వలేం!

- ధాన్యం స్కాం ఆరోపణల్లో ఒక్క శాతమూ నిజం లేదు
- మేం సన్నబియ్యం కొనలేదు.. సన్నధాన్యం అమ్మలేదు
- ధాన్యం అమ్మిన తర్వాత ప్రభుత్వానికేం సంబంధం?
- టెండర్లు పిలిచి రద్దు చేసినం: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, మే 26 (నమస్తే తెలంగాణ): ధాన్యం టెండర్లు, సన్నబియ్యం టెండర్లు, ధాన్యం కొనుగోళ్లలో కేటీఆర్, మహేశ్వర్‌రెడ్డి అడిగే ప్రతిదానికీ సమాధానం చెప్పలేమని పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వాళ్లు › 2వ పేజీలో



# జూన్‌లో భారీగా బదిలీలు!

- జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మార్పులు!
- సెక్రటేరియట్‌లో ముఖ్య అధికారులకు ట్రాన్స్‌ఫర్
- పలువురు పోలీస్ ఉన్నతాధికారులకూ స్థానచలనం
- ఇప్పటికే కసరత్తు ప్రారంభం?.. అధికారవర్గాల్లో చర్చ
- లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అమల్లోకి

హైదరాబాద్, మే 26 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అతిత్వరలోనే భారీగా అధికారుల బదిలీలు జరగనున్నట్టు తెలుస్తున్నది. దీనికి సంబంధించి కసరత్తు కూడా మొదలైనట్టు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాక డిసెంబర్, జనవరిలో కొంతమంది అధికారులను మార్చినా లోక్‌సభ ఎన్నికల కోడ్‌తో మళ్లీ బదిలీ చేయాల్సి వచ్చింది. అయితే, ఈ ఆరు నెలల్లో ముఖ్యమంత్రి, ఇతర మంత్రులకు ఎవరేమిటన్న దానిపై స్పష్టత వచ్చినట్టు ప్రభుత్వ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. సమర్థులు అని భావించి తీసుకొచ్చినవారు ఆశించిన మేరకు పనిచేయటం లేదన్న భావన మంత్రులు, సీఎంలో ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో లోక్‌సభ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జిల్లా స్థాయి మొదలు రాష్ట్రస్థాయి వరకు అధికారుల పోస్టింగ్‌ల్లో భారీగా మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది. కొందరు కేంద్ర సర్వీసుల్లో ఉన్న అధికారులను రాష్ట్రానికి తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతున్నట్టు సమాచారం. ప్రస్తుతం ప్రాధాన్య పోస్టుల్లో ఉన్నవారినీ పక్కనపెడతారని తెలుస్తున్నది. అధికారుల మార్పుచేర్పుల ప్రక్రియ జూన్ 10 తర్వాత ఏ నిమిషమైనా జరిగే అవకాశాలున్నట్టు సమాచారం. ఎన్నికల ముందు మారిన వారిని పూర్వస్థానాలకు పంపించి కొనసాగిస్తారా? › 3వ పేజీలో



## కోల్‌కతా తీన్మార్

### మూడోసారి ఐపీఎల్ ట్రోఫీ కైవసం

**ఫైనల్లో హైదరాబాద్‌పై విజయం.. కేకేఆర్ బౌలర్ల సమిష్టి ప్రదర్శన**

కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) కేక పుట్టించింది. ఐపీఎల్ ఆసాంతం ప్రత్యర్థి జట్లకు సింహస్వప్నంలా నిలిచిన కోల్‌కతా ఆఖరి పోరులోనూ అదరగొట్టింది. చెపాక్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్‌ఆర్‌హెచ్)ను చిత్తుచేస్తూ కోల్‌కతా మూడోసారి ట్రోఫీని సగర్వంగా ముద్దాడింది. ఆదివారం వార్ వన్‌సైడ్ అన్న రీతిలో సాగిన ఫైనల్లో.. హైదరాబాద్‌పై ఐపీఎల్‌లోనే అత్యల్ప స్కోర్‌ను నమోదు చేసింది. › 10





కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లంలో ఈదురుగాలులకు వరుసగా నేలకూలిన విద్యుత్ స్తంభాలు.. మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేటలో గాలివానకు ఎగిరిపోయిన ఓ ఇంటి పైకప్పు

# 14 మందిని బలిగొన్న గాలివాన

- ఈదురుగాలుల బీభత్సం.. భారీగా ప్రాణ, ఆస్తినష్టం
- కూలిన చెట్లు, షెడ్లు, విరిగిపడిన విద్యుత్తు స్తంభాలు
- ఒక్క నాగర్‌కర్నూల్ జిల్లాలోనే 8మంది దుర్మరణం
- ఇంద్రకల్‌లో గోడకూలి నలుగురు మృత్యువాత
- వేర్వేరు చోట్ల పిడుగుపాటుకు గురై ముగ్గురు మృతి
- పలుచోట్ల పంటలకు తీవ్ర నష్టం.. తడిసిన ధాన్యం

› 3

*ఉన్నట్టుండి ఒక్కసారిగా గాలివాన విరుచుకుపడింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బీభత్సం సృష్టించింది. ఆదివారం కురిసిన వర్షానికి భీకర గాలులు తోడై అనేకచోట్ల చెట్లు, విద్యుత్తు స్తంభాలు, రేకుల షెడ్లు నేలకూలాయి. వేర్వేరు చోట్ల షెడ్లు, భారీ వృక్షాలు కూలి, సిమెంట్ ఇటుకలు మీద పడి 11 మంది చనిపోగా, పిడుగుపాటుకు ముగ్గురు బలయ్యారు. కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డుల్లో ధాన్యం రాసులు తడిసిముద్దయ్యాయి. మామిడి నేల రాలగా.. పలు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. గాలివాన కారణంగా పలు జిల్లాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగగా, అనేక ప్రాంతాల్లో వైర్లు తెగిపడి విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది.*

### రెమాల్.. గుబుల్

- అర్ధరాత్రి బెంగాల్ తీరం దాటనున్న తుఫాన్
- సురక్షిత ప్రాంతాలకు లక్ష మంది తరలింపు
- కోల్‌కతాలో విమాన సర్వీసులు బంద్
- ఏపీ, తెలంగాణపై ప్రభావం ఉండబోదని భారత వాతావరణశాఖ స్పష్టీకరణ

› 8

# పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ నేడు

- వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో ఉపఎన్నిక
- ఉదయం 8 నుంచి సాయంత్రం 4 దాకా పోలింగ్
- 52 మంది అభ్యర్థులు.. 4.63 లక్షల మంది ఓటర్లు



హైదరాబాద్, మే 26 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి నల్లగొండ – వరంగల్– ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికకు సోమవారం పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్నది. మూడు జిల్లాల్లో కలిపి 4,63,839 మంది ఓటర్లు ఉన్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తిచేసింది. మొత్తం 605 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ఎన్నిక బ్యాలట్ పేపర్ ద్వారా నిర్వహిస్తారు. బరిలో మొత్తం 52 మంది అభ్యర్థులు ఉన్నారు. దీంతో పెద్ద సైజు బ్యాలెట్ పేపర్ వినియోగించారు. వీటికోసం జంబో బ్యాలెట్ బాక్సులను వినియోగిస్తున్నారు. మూడు వేల మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో › 2వ పేజీలో



### ఎబోలా వైరస్ కొత్త మ్యుటెంట్

- ల్యాబ్‌లో సృష్టించిన చైనా
- సోకితే 3 రోజుల్లోనే మరణం!


› 8



### ఇజ్రాయెల్‌పై రాకెట్ల వర్షం

- విరుచుకుపడ్డ హమాస్
- జనవరి తర్వాత ఇదే తొలిసారి

› 7



### ఒక్క నిమిషంలోనే ఫోన్ చార్జింగ్

- నవీన సాంకేతికతను ఆవిష్కరించిన అంకుర్ గుప్తా

› 8

### కెమిస్ట్రీ కీలకం

- జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు రాష్ట్రంలో 24వేల మంది
- జూన్ 9న ఫలితాల విడుదల

› 5


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 69 | 125 | 213 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 147 | 243 |

Conditions Apply.

Issued in the interest of consumers




రాజ్‌కోట్ ఘటన మరువకముందే ఢిల్లీలోని ఓ చిన్నపిల్లల దవాఖానలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. సోమవారం తెల్లవారుజామున దవాఖాన భవనాన్ని చుట్టుముట్టిన అగ్నికీలలు

## పిల్లల దవాఖానలో అగ్నిప్రమాదం

- ఏడుగురు నవజాత శిశువుల సజీవదహనం.. ఐదుగురు శిశువులను కాపాడిన స్థానికులు
- ఢిల్లీ వసంత్‌విహార్‌లో దుర్ఘటన.. లైసెన్స్ గడువుతీరినా హాస్పిటల్ నిర్వహణ

› 8



### సూడాన్‌కు సిటీ ఫోన్లు!

- స్నాచింగ్ సెల్‌ఫోన్లు సముద్రమార్గాన తరలింపు
- ముఠాగా ఫోన్ స్నాచర్లు, వ్యాపారులు, టెక్నీషియన్లు
- సూడాన్ దేశస్థుడితోపాటు 30 మంది అరెస్టు
- రూ.2 కోట్ల విలువైన 713 సెల్‌ఫోన్లు స్వాధీనం

› 9

## ఎన్డీయే మళ్లీ గెలిస్తే కొలీజియం రద్దు

- అమిత్‌షా సమక్షంలో కుశ్వాహా వ్యాఖ్య
- వచ్చే టర్మ్‌లో యూసీసీ, జమిలి అమలు
- పీటీఐ ఇంటర్వ్యూలో అమిత్‌షా ప్రకటన

కర్కాట్, మే 26: కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుశ్వాహా కీలక వ్యాఖ్యలు చేశారు. ఉన్నత న్యాయస్థానాల్లో జడ్జీల నియామకానికి ప్రస్తుతం అనుసరిస్తున్న కొలీజియం వ్యవస్థ అప్రజాస్వామికమని వ్యాఖ్యానించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమక్షంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఎన్డీయే తిరిగి అధికారంలోకి వస్తే, కొలీజియం వ్యవస్థ రద్దుకు తిరిగి ప్రయత్నిస్తుందని › 8వ పేజీలో

### కేంద్రంలో కాంగ్రెస్ గెలిస్తే వాఘా సరిహద్దు తెరుస్తాం

పాక్ ప్రజలు వైద్యం కోసం రావొచ్చు: చన్నీ

› 8



## 'కోడ్'ముసుగు.. 'భరోసా'కు ఎసరు!

- ధరణి ఫిర్యాదుల స్పెషల్ డ్రైవ్ నిలిపివేత
- పెండింగ్‌లో 2.45 లక్షల దరఖాస్తులు
- 150 కోట్ల భారం తప్పించుకునేందుకేనా?
- ఈ సీజన్‌కు రిక్త'హస్తమే'నని అనుమానాలు
- కోడ్‌తో సంబంధం లేదంటున్న నిపుణులు
- పార్ట్–బీలోనూ 18లక్షల ఎకరాలపై వివాదం

› 2